www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 20 జూన్ 2025
5
వైఎస్ఆర్

విద్యతోనే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి - కడప అర్బన్

మన దగ్గర ఎంత సంపద ఉన్న దాని దొంగిలించవచ్చు కానీ దొంగలించని సంపద ఉన్న విద్య మాత్రమే అని, పిల్లలకు విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని జెవిఎస్ఎస్ వ్యవస్థాపకులు శివారెడ్డి అన్నారు. గురువారం జెవిబిఎస్ వి ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో గత మే 1 తేదీ నుంచి సమ్మర్ ఎడ్యుకేషనల్ క్యాంప్-2025 ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంప్ ద్వారా విద్యార్థులలో నూతన ఆలోచనలు, జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి కృషిచేసిన జెవిబిఎస్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎం. అశోక్ మాట్లాడుతూ ఒక విద్యార్థి చదువుకుంటే ఒక తరాన్ని మార్చగలిగే శక్తి అతనికి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మై భారత్ వాలెంటెన్స్ సుబ్బయ్య, ప్రేమానందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విష్ణు, భాస్కర్, భవాని పాల్గొన్నారు.

సజావుగా సాగేనా!

- కుర్చీ కోసం మళ్లీ పట్టు పడతారా..
- నేడు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం
- బయటి వ్యక్తులు రాకుండా చూడాలని కలెక్టర్, ఎస్పికి కార్పొరేటర్ల వినతి

వాదోపవాదనలకు దిగుతున్న మేయర్, ఎమ్మెల్యే (ఫైల్)

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. నగరంలోని అపరిష్కృత సమస్యల పరిష్కారంపై సమగ్రంగా చర్చించడంపై సందేహం నెలకొంది. కూటమి సర్కారు వచ్చిన తరువాత మొదటి సమావేశంలో ఎమ్మెల్యే మాధవికి వేదికపై కుర్చీవేయకున్న కుర్చీ వేసి గౌరవించారు. అప్పుడు మేయర్ కుర్చీలో సురేష్ బాబు లేక పోవడంతో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఒకటి, రెండు స్వల్ప వాదోపవాదాల నడుమ సజావుగా ముగిసింది. అనంతరం 2024, నవంబర్ 7న నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మేయర్ సురేష్బాబు మేయర్ కుర్చీలో కూర్చొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం నిర్వహించే సమయంలో కడప, కమలాపురం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మేయర్ కుర్చీపక్కన వేయకుండా కార్పొరేటర్లు కూర్చునే చోట కుర్చీలు వేశారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే మాధవి ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడు ఒక సాంప్రదాయం, టిడిపి ఎమ్మెల్యేలు గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరో సంప్రదాయానికి ఎలా తెరలేపుతారని ప్రశ్నించారు. దీంతో మేయర్, ఎమ్మెల్యేల మధ్య కుర్చీ కోసం తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. మేయర్ కుర్చీ పక్కన తనకు వేయాల్సిందేనని ఎమ్మెల్యే పట్టుపట్టారు. మేయర్ ఎక్కడ తగ్గకపోవడంతో సర్వసభ్య సమావేశం అర్థాంతరంగా వాయిదా వేశారు. ఒక మహిళా ఎమ్మెల్యేను అవమానిస్తున్నారంటూ ఆమె తమ నిరసన గళాన్ని వినిపించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

అనంతరం 2024, డిసెంబర్ 23న మరో మారు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అప్పుడు కుర్చీ సమస్య పునరావృతమైంది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పెద్దఎత్తున తన అనుచరులతో సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అప్పుడూ మేయర్ కుర్చీ పక్కన ఆమెకు కుర్చీ వేయకపోవడంతో మరో మారు తన నిరసన గళం వినిపించారు. మహిళా ఎమ్మెల్యేను గౌరవించడం మేయర్ సురేష్బాబుకు తెలియదా అంటూ ప్రశ్నించారు. మళ్లీ వీరిద్దరి మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదనలు కొనసాగాయి. మేయర్కు అనుకూలంగా వైసిపి కార్పొరేటర్లు, ఎమ్మెల్యేకు అనుకూలంగా కొంతమంది విడిపోయి ఆరోపణలు, ప్రత్యారోపణలు పెద్దఎత్తున చేసుకున్నారు.

కార్పొరేషన్ గేటు బయట మేయర్ సురేష్బాబు వ్యతిరేకంగా టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మేయర్పై అవినీతి ఆరోపణలు చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని మేయర్కు వ్యతిరేకంగా మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో మేయర్ సురేష్బాబు డబ్బులు తీసుకున్నట్లు శ్రీనివాసరెడ్డి ఆరోపణలు చేశారు. చివరికి ఆ సమావేశం కూడా వాయిదా పడింది.

ఈ నెల 20న నగర పాలకసంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగర పాలక సంస్థ అధికారికి వాట్స్ప్ గ్రూప్ నుంచి మీడియాకు సమాచారం పంపించారు. సమావేశం సజావుగా సాగి ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందా, కుర్చీ కోసం మరో మారు కుమ్ములాట సాగుతుందా అని నగర ప్రజలు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు. సర్వసభ్య సమావేశాలు వాయిదాలు పడుతూ రావ డంతో దాదాపు 6 నెల సమయం గడిచి పోయింది.

సర్వసభ్య సమావేశం సజావుగా సాగేలా, బయటి వ్యక్తులు లోనికి రాకుండా కార్పొరేటర్లకు భద్ర కల్పించాలని కార్పొరేటర్లు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, ఎస్పి అశోక్ కుమార్కు వినతి పత్రం అందజేశారు.

కార్పొరేషన్ టెండర్లలో కహానీ!

- బండికనుమ వాటర్హెడ్ టెండర్లలో ఇష్టారాజ్యం
- రూ.1.30 కోట్ల కాంట్రాక్టు ప్యాకేజీలుగా విభజన
- ఫిట్టర్ కోసం కార్పొరేషన్ అధికారుల సహకారం
- ఎనిమిది రోజులకు గడువు కుదింపు!

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప కార్పొరేషన్ తాగునీటి సరఫరా టెండర్లలో కహానీ నడుస్తోంది. కడప పట్టణంలోని నాలుగు డివిజన్లకు పట్టణ శివారు ప్రాంతంలోని బండికనుమ, లింగంపల్లి వాటర్హెడ్ ట్యాంకుల నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి ఏటా కార్పొరేషన్ అధికార యంత్రాంగం తాగునీటిని సరఫరా చేయడానికి సుమారు రూ.1.80 కోట్లతో టెండర్లు పిలుస్తున్నారు. ఐటీఎ కార్పొరేషన్ కాంట్రాక్టు పనులకు టెండర్లు పిలిచింది. తాగునీటి సరఫరా టెండర్లను దక్కించుకోవడం కోసమే కార్పొరేషన్లో ఫిట్టర్గా చేరిన కాంట్రాక్టు ఉద్యోగి ఇంజినీరింగ్ అధికారులను లోబరుచుకుని టెండర్లను పోటీదారులను రానీయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు తనదైన హవా కొనసాగిస్తున్నారనే వాదన వినిపిస్తోంది. కొన్నేళ్ల కిందటి నుంచి తండ్రి పేరుతో తాగునీటి సరఫరా కాంట్రాక్టుల్ని చేజిక్కించుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఫిట్టర్ ఉద్యోగి కోసం కార్పొరేషన్ అధికార యంత్రాంగం సైతం చేతనైనంత సాయం అదినిస్తా వస్తున్నారనే ఆరోపణలు పెద్దఎత్తున ఉన్నాయి.

మూడు ముక్కలాట

తాజాగా రూ.1.30 కోట్ల విలువైన 150 హెచ్పి బండికనుమ తాగునీటి సరఫరా టెండర్లను మూడు భాగాలుగా విభజించి స్వామి భక్తిని ప్రదర్శించినట్లు సమాచారం. ఒక్కొక్కటి రూ.50 లక్షలు, రూ.50 లక్షలు, రూ.30 లక్షలుగా విభజించి టెండర్లు పిలవడంలోని ఆంతర్యమేమిటో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. 75 హెచ్పి నాలుగు సెంటర్లు రూ.50 లక్షల విలువ కలిగిన లింగంపల్లి వాటర్ వర్క్స్ టెండర్ల గడువు 14 రోజులను ఎనిమిది రోజులకు కుదించడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది. ఎక్కువ రోజులు గడువు ఉంటే పోటీదారులు టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో కుదింపునకు పాల్పడ్డారనే వాదన వినిపిస్తోంది.

ఉద్యోగికే..జీహుజూర్!

మేయర్ కె.సురేష్బాబు కుటుంబ సభ్యులు కాంట్రాక్టు పనులు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం మున్సిపల్ యాక్ట్-1955 చట్టాన్ని ఉల్లంఘించారనే పేరిట అభియోగానికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఇదేతరహాలో కార్పొరేషన్ యంత్రాంగంలోని ఫిట్టర్ ముసుగులో చేరిన సదరు ఉద్యోగి తన తండ్రి పేరుతో తాగునీటి సరఫరా టెండర్ల వ్యవహారాన్ని శాసిస్తూ తండ్రి పేరుతో కాంట్రాక్టులు దక్కించుకుని శాసిస్తుండడం పై చర్చనీయాంశంగా మారింది. కార్పొరేషన్కు చెందిన టెండర్ల వ్యవహార బాధ్యతలు చూస్తున్న ఇంజినీరింగ్ అధికారులను ప్రలోభాలకు గురిచేసి తనకు కావాల్సిన రీతిలో టెండర్లు దక్కించు కుంటున్నారనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. కంచే చేను మేసే సామెత చందంగా మారిన సదరు కాంట్రాక్టు ఉద్యోగి వ్యవహారంపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్పొరేషన్కు భారీ గండి

కార్పొరేషన్ ఆదాయానికి గండి పడుతోంది. కడప కార్పొరేషన్లోని నాలుగు డివిజన్లకు తాగునీటి సరఫరా అందించడానికి ఏటా సుమారు రూ.1.80 కోట్లతో కూడిన టెండర్లను పిలుస్తోంది. ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా టెండర్లు నిర్వహిస్తే రూ.40 లక్షలపైగా మిగిలే అవకాశం ఉందనే వాదన బలంగా వినిపిస్తోంది. కొన్నేళ్లుగా ఫిట్టర్ ఉద్యోగి పేరుతో తిష్ట వేసిన నయా గుత్తేదారు కన్నుసన్నల్లో టెండర్ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో స్వాహా పర్వం యథేచ్ఛగా సాగిపోతోందనే వాదన వినిపిస్తోంది. దీనిపై సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్ను సంప్రదించగా ఓపెన్ టెండర్లను పారదర్శకంగా నిర్వహించామని పేర్కొనడం గమనార్హం.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ

ర్యాలీ ప్రారంభిస్తున్న చంద్రారెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నగరంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 60 బైక్లతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 36 ప్రకారం రూ.21వేలు, రూ.24,500 జీతం ఇవ్వాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఆప్కాస్ లో ప్రభుత్వ ఉద్యోగి అని చూపడం ద్వారా వారికీ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో ఆప్కాస్ ఎంప్లాయ్ అని పెట్టడం అది కార్మికులకు అన్యాయం చేసిందని తెలిపారు. ఆ ప్రభుత్వం చేసిన తప్పు మరల కూటమి ప్రభుత్వం అమలు చేయడం దారుణమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్కు రూ.25 వేల జీతం ఉంటే వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వారి మ్యానిఫెస్టోలో పెట్టి ఇప్పుడు గత ప్రభుత్వం జీవో ఏదైతే పెట్టారో అదే పెట్టామని చెప్పడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఇంజినీరింగ్ కార్మికుల కు 36 జీవో అమలు చేసి, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చెయాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. జులై 1 తరువాత ఏ రోజైనా సమ్మె లోకి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమం మున్సిపల్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎం. ఆనంద రావు, టి.బ్రహ్మానందరావు, ఫిట్టర్స్ ఆంజనేయులు, మహేశ్వరరెడ్డి, రాంమోహన్ రెడ్డి, గురువైయ్య, సుబ్బయ్య, వెంకటేష్, నారాయణ, సుబ్బారాయుడు, హరి నాయక్, సుబ్బయ్య, అజాముద్దీన్ బాషా, పాలకొండరాయుడు, ప్రదీప్ కుమార్, ప్రసన్న కుమర్, టౌన్ ప్లానింగ్ సురేంద్ర, నాగరాజు, గంగాధర్ రెడ్డి, సోమిరెడ్డి, సత్యనారాయణ, లింగం పల్లి బద్రి, జయపుత్రుడు. పిసి సుబ్బయ్య, పాలకొండ్రాయుడు, ప్రవీణ్, శ్రీను,ఆనంద్, భాస్కర్, కరుణాకర్, కాకర్ల రమణ, బుజ్జి, బాబు, లక్షుమయ్య, కార్మికులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాను నిర్మూలించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : భారత ప్రభుత్వం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా సికిల్ సెల్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వ్యాధి సోకిన వారు తక్కువ జీవిత కాలం కలిగి ఉంటారని తెలిపారు. రక్త కణాల పరిణామం తగ్గడానికి కారణం అవుతుందని పేర్కొన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్. రవిబాబు, డాక్టర్ ఉమామహేశ్వర రావు , డాక్టర్ శశిభుషణ్ రెడ్డి, డాక్టర్ రమేష్, ప్రోగ్రాం అధికారి భాస్కర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పాజిటివ్ నెట్వర్క్ సభ్యులు పాల్గొన్నారు.

మూడు డిఎలు చెల్లించాలి

ప్రజాశక్తి-కాశినాయన : ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న మూడు డిఎలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల యుటిఎఫ్ కార్యాలయంలో రీజియన్ కన్వీనర్ వి.వి.కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంపై దృష్టి సారించి మూడు డిఎలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. 11వ పిఆర్సి కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రిటైర్డ్మెంట్ పొందిన ఉద్యోగులకు గ్రాడ్యుటీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రీజియన్ పరిధిలోని నాయకులు చంద్రహస్రెడ్డి, బాలరాజు, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, గురవయ్య, రామకృష్ణారెడ్డి, వెంకట్రామయ్య, కస్తూరి శ్రీనివాసులు, రవీంద్రబాబు, పుల్లయ్య, ప్రదీప్, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

22న మంత్లీ రోలింగ్ ట్రోఫీ చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి - కడప : '22వ అష్రఫ్ - ప్రసన్న మంత్లీ రోలింగ్ ట్రోఫీ చెస్ టూర్నమెంట్' ఈనెల 22న కడపలో నిర్వహించనున్నట్లు కడప జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిహెచ్బి కాలనీలోని డోర్ నెం. 1/2343, అప్‌స్టెయిర్స్‌లో టోర్నమెంట్ నిర్వహిస్తారన్నారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ బహుమతులుగా ఇస్తారన్నారు. టోర్నమెంటులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8341255151లో సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కమలాపురం : కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు కమలాపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, టిడిపి కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

వైవీయూ దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సిడిపిఒఇ) పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల ఫస్ట్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను డైరక్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి ఉప సంచాలకులు డాక్టర్ ఎం.శ్రీధర్ బాబుతో కలిసి విడుదల చేశారు. గురువారం విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్‌లో ఫలితాలు విడుదల సందర్భంగా డైరెక్టర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ ఏడాది మార్చి 8 నుంచి 13 వరకు నిర్వహించామన్నారు. వాటికి సంబంధించిన ఫలితాలను వెల్లడించారు. మొత్తం 8 విభాగాలలో ఎకనామిక్స్ (88.8 శాతం), ఇంగ్లీష్ (96.6శాతం), హిస్టరీ (66.6 శాతం), మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం (100 శాతం) పొలిటికల్ సైన్స్ (100 శాతం), సైకాలజీ (100 శాతం), స్పెషల్ తెలుగు (86.3 శాతం) కామర్స్ (90.9 శాతం) ఫలితాలు వచ్చాయన్నారు. మొత్తం 144 మంది పరీక్షలు రాయగా అందులో 136 మంది ఉత్తీర్ణత సాధించారని ఇందులో 104 మంది ఫస్ట్ క్లాస్, 32 మంది సెకండ్ క్లాస్‌లో ఇప్పుడు నిలిచారన్నారు. 8 మంది మాత్రమే ఫెయిల్ అయ్యారని వివరించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం సిబ్బంది టి. చంద్రశేఖర్ రెడ్డి, కె.రాజశేఖర్, ఎస్. జబీబుల్లా, కె.కనకరత్నమ్మ పాల్గొన్నారు.

కెవి విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపజేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్రీయ విద్యాలయంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపజేయాలని కెవి పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి జితేంద్ర, కన్వీనర్ అనిల్ కోరారు. గురువారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు కార్యదర్శి కోనా శశిధర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. గతంలో అమ్మఒడి డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశారని గుర్తు చేశారు. స్పందించిన శ్రీనివాసరెడ్డి కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రానికి సమస్య పరిష్కార బాధ్యత అప్పగించారు. కార్యక్రమంలో కెవి స్కూల్ చిల్డ్రన్ పేరెంట్స్ అసోసియేషన్ కన్వీనర్ కె.జయ దుర్గా ప్రసాద్, కో - కన్వీనర్లు జాఫర్, నరసింహులు, మునింద్ర, లక్ష్మీ, రమ్య, సౌందర్య, సుబ్బారావు, నాగేంద్ర, నాగరాజు, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ నాయకులు

సమస్యను విన్నవిస్తున్న కెవి అసోసియేషన్ సభ్యులు

ఒంటిమిట్ట వాసికి

లాసెట్‌లో రాష్ట్ర స్థాయి ద్వితీయ ర్యాంకు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

యనమల లోకేశ్వరి

2024-25 సంవత్సరానికి గాను రాష్ట్రంలో నిర్వహించిన ఎల్ఎల్ఎం లా సెట్ పరీక్ష ఫలితాలు గురువారం వెలువడాయి. ఈ ఫలితాల్లో మండల కేంద్రమైన ఒంటిమిట్టకు చెందిన వై. లోకేశ్వరి 108/120 మార్కులు సాధించి రాష్ట్రంలోనే రెండవ ర్యాంకులో నిలిచారు. లోకేశ్వరి ఎల్ఎల్ఎం లా సెట్ లోనే కాదు పాఠశాల చదువుతున్నప్పుడు నుంచి 2019 సంవత్సరంలో పదో తరగతి గ్రేడ్ సాధించినందుకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుని, అభినందనలు పొందారు. హైదరాబాదులోని మియాపూర్ లో శ్రీ చైతన్య ఐఎఎస్ అకాడమీలో ఇంటర్ చేరి హెచ్ఇసి గ్రూపు తీసుకుని స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాష్ట్రస్థాయి ర్యాంకును ఇంటర్‌తో సరిపెట్టుకోకుండా ఈ ఏడాది నిర్వహించిన ఎల్ఎల్ఎం లా సెట్ పరీక్షల్లో కూడా రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు యనమల రమణ, సుధామణి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు. ఈ మధ్యలో వైజాగ్ లోని సెంట్రల్ నెల్సార్ దామోదరయ్య, సంజీవయ్య యూనివర్సిటీ లో మాస్టర్ ఆఫ్ లా సీటు సాధించారు. ప్రస్తుతం లోకేశ్వరి యుపిఎస్సి ఢిల్లీ అకాడమి ఆన్‌లైన్ క్లాసుల ద్వారా సివిల్స్ ప్రిపేర్ అవుతున్నట్లు తల్లిదండ్రులు వెల్లడించారు.

కెవికెలో పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండలంలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కెవికె సమన్వయకర్త డాక్టర్ ఎ.వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెరటి కోళ్లను కుటీర పరిశ్రమగా పెట్టుకుంటే తక్కువ సమయం లోనే మంచి లాభాలతో పాటు, కుటుంబ జీవన స్థితిగతులు మారుతాయని తెలిపారు. కెవికె వారు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని క్షేత్రస్థాయిలో ఆచరణలోకి తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం పశు విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెరటి కోళ్లలో వచ్చే ముఖ్యమైన వ్యాధులు, వాటి నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత, యాజమాన్యాల పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా మహిళ రైతులు కోళ్ల పెంపకని ఒక ఉపాధిగా చూడాలని కోరారు. ఇందులో భాగంగా 500 వందల కోళ్లను, వాటికి సంబంధించిన మందులను ఎస్సి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మహేష్ బాబు, గిరీష్ కుమార్, మానస, ప్రశాంతి, సాయి మహేశ్వరి పాల్గొన్నారు.

జవాబుదారీతనమే లక్ష్యం

ప్రజాశక్తి -కడప అర్బన్

రెవెన్యూ డే సాక్షిగా ప్రతి రెవెన్యూ ఉద్యోగి పారదర్శకత, జవాబుదారీ తనమే లక్ష్యంగా పనిచేయాలని ఎపి అమరావతి చైర్మన్ జీవన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్, డిప్యూటీ తసిల్దార్ రోనాల్డ్ శామ్యూల్ పిలుపునిచ్చారు. గురువారం రెవెన్యూ డే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు శతాబ్దాల పైబడి రెవెన్యూ శాఖ ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కీలకపాత్ర వహిస్తోందని చెప్పారు. పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి పౌరుడి జీవితంలో అనేక రకాల సేవలను అందించే ప్రధాన శాఖగా రెవెన్యూ శాఖ గుర్తించిందని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రోజును పురస్కరించుకుని రెవెన్యూ శాఖ అధికారుల దైనందిన కార్యాచరణ, ప్రజాదరణకు తగిన విధంగా ప్రజా సేవ, పారదర్శకత, బాధ్యతాయుత విధానాలపై నిరంతర కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్క రెవెన్యూ ఉద్యోగి, అధికారి పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం మనపై ఉంచిన నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా మన శాఖ ఉద్యోగులు సమగ్రంగా, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయగలిగితేనే ఈ వేడుకలు సార్థకం అవుతాయని చెప్పారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

పాఠశాల విలీనం వద్దు

- మా గ్రామ బడిలోనే పిల్లలకు చదువు చెప్పాలి
- నిరసనలో తల్లిదండ్రుల డిమాండ్

ప్రజాశక్తి - అట్లూరు

విలీనం పేరుతో తమ గ్రామంలో ఉన్న పాఠశాలను ఊరికి దూరంగా మార్చొదంటూ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అట్లూరు మండలంలోని ఎస్. వెంకటాపురం రంగనపల్లి కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 వ తరగతులు చదువుతున్న విద్యార్థులను ఎస్ వెంకటాపురం పాఠశాలకు బదిలీ చేశారు. గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పిల్లలను గ్రామంలోని పాఠశాలలోనే చదువుకుంటారని పేర్కొన్నారు. ఎలాంటి స్కూల్ కమిటీలు జరగకుండా, తమ అభిప్రాయాలు తీసుకోకుండా అధికారులు ఇష్టాను సారంగా వ్యవహరించారన్నారు. గ్రామానికి దూరంగా ఉన్న ఊర్లో తమ పిల్లలు వెళ్లి చదువుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు తమ గ్రామంలోని పాఠశాలలోనే 3,4,5 తరగతులు కొనసాగించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు. మోడల్ స్కూల్ పేరుతో ఎలాంటి వసతులు లేని చోటి తమ పిల్లల్ని పంపించలేమని తేల్చి చెప్పారు. జిల్లా అధికారులు చొరవ తీసుకొని సొంత గ్రామంలోని బడిలోనే కొనసాగించేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

'యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కమిషనర్

ప్రజాశక్తి -కడప అర్బన్ : దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా గురువారం కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫ్యామిలీ యోగా' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో ప్రత్యేకించి మీడియా మిత్రుల 'ఫ్యామిలీ యోగా' కాన్సెప్ట్‌తో నిర్వహించిన కార్యక్రమం మీడియా మిత్రుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెటగిరీలకు చెందిన వారు హాజరై యోగాసనాలు వేయడం గర్వించదగ్గ విషయమన్నారు. యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పద్మజ, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లాకు చెందిన అన్ని మీడియా మిత్రులు, కుటుంబాలు సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆర్‌టిసి సమస్యలపై ఈనెల 20న డయల్ యువర్ డిపో మేనేజర్ కడప కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ డిల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. కడపలోని ప్రజలు, ప్రయాణికులు తమ సమస్యలను 9959225774కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. సదవకాశాన్ని జిల్లాలోని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కడప : 2025 సంవత్సరానికి గాను ప్రధానమంత్రి రాష్ట్రీయ పురస్కార్ అవార్డుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ, సాధికారత అధికారి డి. శ్రీలక్ష్మి తెలిపారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ పురస్కార అవార్డుకు గాను ఆదర్శప్రాయమైన పనులు, జాతీయ స్థాయిలో క్రీడల, సంఘసేవ, సైన్సు, టేక్, పర్యావరణం, ఆర్ట్స్, లలిత కళలు, వినూత్నమైన సేవల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరచి 18 ఏళ్లలోపు పిల్లల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జులై 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు https://awards.gov.in వైబ్ సైట్‌లో చూడవచ్చునని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బీటెక్ రవి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఒకొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజల వద్దకెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెలపాలని అధికారులకు సూచించారు.

కర్నూలులో వైద్య పరీక్షలకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

గత నెల 28న మహానాడు సందర్భంగా పులివెందులలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాలు చించిన కేసులో అరెస్టు సమయంలో నిందితులుగా ఉన్న ఆరుగురిని పోలీసులు విచక్షణారహితంగా కొట్టారని జమ్మలమడుగు మెజిస్ట్రేట్ దృష్టికి తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. మెజిస్ట్రేట్ తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించాలని పులివెందుల వైద్యులకు ఆదేశించారు.. కానీ ఎలాంటి గాయాలు లేవని పులివెందుల వైద్యులు రిపోర్ట్ ఇచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ 25వ వార్డు కౌన్సిలర్ పి.కిషోర్, కే మల్లికార్జున, వెంకటపతి, మరో ముగ్గురు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆరుగురికి మళ్లీ వైద్య పరీక్షలను కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటల్లో వైద్య పరీక్షలు చేయించి నివేదిక అందజేయాలని ఆదేశించింది. ఆర్డర్ కాపీని గురువారం లాయర్ ఓబుల్ రెడ్డి పులివెందుల అర్బన్ ఎస్ఐ విష్ణు నారాయణకు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 24 గంటల లోపల వారికి వైద్య పరీక్షలు నిర్వహించి నివేదికలను హైకోర్టుకు సమర్పించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా మారాలి

- ఎస్‌హెచ్‌జిలకు రూ.5 కోట్ల మెగా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - చాపాడు

స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి కోరారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో గురువారం యూనియన్ బ్యాంక్ కడప రీజినల్ హెడ్ ఏ లక్ష్మి తులసితో కలిసి మెగా అగ్రీ రైస్ డ్రైవ్ ద్వారా 27 సంఘాలకు రూ.5 కోట్ల బ్యాంకు రుణం, లక్‌ఫతిదీదీ పథకం ద్వారా 14 మంది లబ్ధిదారులకు రూ.70 లక్షల మెగా చెక్కును సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలకు వ్యక్తిగతంగా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ రుణాలను ఉపయోగించుకుని వ్యాపారంలో కొత్త మార్గాలను ఎన్నుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మార్కెటింగ్ చేయడం కూడా సులభతరమైందన్నారు. బ్యాంకు రీజినల్ పరిధిలో చాపాడు బ్రాంచ్ ముందంజలో ఉందని, అందుకు సహకరిస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏటిఎం శ్రీధర్, బ్యాంక్ మేనేజర్ కెవి రమణ, సీసీలు, యానిమేటర్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత స్థాయిలో రాణించాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

బాలికలు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని ఎస్ఐ నాగమురళి ఆకాంక్షించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న బాలికల పాఠశాలలో గురువారం సమాజం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి వివరించారు. గుడ్ టచ్, బ్యాక్ టచ్, సైబర్ క్రైమ్‌కు సంబంధించి అవగాహన కల్పించారు. అన్ని రంగాలలో మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు. దేనికి భయపడవద్దన్నారు. ఆటల పోటీలలో అందరూ పాల్గొనాలన్నారు. జికె పోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డిఒ నిర్లక్ష్యంతోనే భూ ఆక్రమణలు

ప్రజాశక్తి - చక్రాయపేట

పులివెందుల ఆర్‌డిఒ, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తుండడంతో మసీదుకు చెందిన భూములు ఆక్రమణకు గురవుతున్నాయని టిడిపి మైనార్టీ నాయకుడు కరీముల్లా ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కుమార కాల్వ గ్రామంలో ఉన్న ఖాద్రీయా మసీదుకు చెందిన భూములు కుమార కాల్వ, ఎర్ర బోమ్మనపల్లె గ్రామాల్లో దాదాపు 40 ఎకరాలు మసీదుకు భూములు ఉన్నాయన్నారు. ఈ భూములను అదే గ్రామానికి చెందిన కొందరు వైసిపికి చెందిన వ్యక్తులు భూ కబ్జాలకు పాల్పడి సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు గ్రీవెన్‌సెల్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పరిశీలనకు పులివెందుల ఆర్‌డిఒకు కలెక్టర్ పంపారన్నారు. ఎలాంటి విచారణ చేయకుండా నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లోని ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగేశ్వర్‌రెడ్డి కోరారు. మైలవరం మండలంలోని వద్దిరాల స్కూల్ చైర్మన్, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం, ఉచిత యూనిఫాం, బూట్లు, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థిని తల్లికి రూ.13,000 నగదు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులలో బాల, బాలికలను చేర్పించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. చైర్మన్ హరి రాయల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పునఃప్రారంభమయ్యే రోజు నుండి విద్యార్థులకు మిత్ర కిట్లు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్త కణాలు తగ్గకుండా చూసుకోవాలి

వేంపల్లె : శరీరంలో రక్త కణాల సంఖ్య తగ్గకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ప్రభుత్వ వైద్యురాలు నిహారిక సూచించారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో, ఎపి మైనార్టీ గురుకుల పాఠశాలలో తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారని చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి అనేది రక్త కణాలకు సంబంధించినదని తెలిపారు. ఈ వ్యాధిని నివారించడానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా బేగం, ఎంపిహెచ్ఈఓ పక్రుద్దీన్, హెచ్‌ఎం సుగుణమ్మ, స్టాఫ్‌నర్స్ అరుణ, సిహెచ్ఓ రమాదేవి, ఆరోగ్య కార్యకర్త నాగస్వర్ణ, అంజన, ఆశాలు పాల్గొన్నారు.

కుంభాభిషేకానికి జాప్యమెందుకు? : ఎంపీ

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి వీరాంజ నేయ స్వామిని దర్శించుకునే విషయంలో భక్తుల మనోభావాలను కూటమి ప్రభుత్వం దెబ్బ తీస్తోందని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గండి ఆలయ పనులు దాదాపు 95శాతం పూర్తయినప్పటికీ మహా కుంభాభిషేకం నిర్వహించి భక్తులకు మూలవిరాట్ దర్శనం కల్పించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. గురువారం ఆయన గండి క్షేత్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కావలి కృష్ణతేజ ఆధ్వర్యంలో ఆలయ ఉప ప్రధానార్చకుడు రాజా రమేష్, అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆయన గండిలో గత ప్రభుత్వం రూ.28 కోట్లతో నూతనంగా నిర్మించిన ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పనులు మొదలుపెట్టి నాలుగేళ్లయిందని, అప్పటినుంచి భక్తులకు మూలవిరాట్ దర్శనం కలగలేదన్నారు. ఏడాది క్రితం 95 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం సిజిఎఫ్ నిధులు గండికి గత ప్రభుత్వం అధికంగా ఇచ్చిందని, ఇప్పుడు మహా కుంభాభిషేకం నిర్వహించాలంటే మళ్లీ సుమారు ఐదు నుంచి పది కోట్ల వరకు ఖర్చు అవుతుందని చెప్పి ఆ మొత్తం భరించలేక జాప్యం చేస్తోందన్నారు. భక్తుల నుంచి వచ్చే డబ్బుతోనే మహా కుంభాభిషేకం నిర్వహించుకోవాలని కూటమి ప్రభుత్వ పెద్దలు చెబుతున్నట్లు తెలుస్తోందన్నారు. దీనిపై గతంలో పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ గండికి వచ్చి ఆలయాన్ని పరిశీలించారని, త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పి వెళ్లారన్నారు. ఆ సమీక్ష సమావేశం నిర్వహించారు లేదా కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. శ్రావణమాసంలో జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామిని దర్శించుకునే అవకాశం ఉన్నందున, ఆ లోపు కుంబాభిషేకం నిర్వహించి భక్తులకు మూలవిరాట్ దర్శనం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చక్రాయపేట, వేంపల్లి మండల కన్వీనర్లు బెల్లం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, చంద్రబాబు రెడ్డి, జడ్పిటిసి సభ్యులు శివ ప్రసాద్‌రెడ్డి, రవి కుమార్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి రామాంజులురెడ్డి, పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం కార్యవర్గ సభ్యుడు కృష్ణారెడ్డి, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి,మండల ఉపాధ్యక్షులు సభాపతి నాయుడు, గఫూర్, ఎంపీటీసీలు, సర్పంచులు, గండి పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

అల్ట్రాటెక్ కార్మికుల సమ్మె విరమణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ వద్ద ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు వేతనాలు పెంచాలని కోరుతూ కొన్ని రోజులుగా నిరసన తెలియజేస్తూ మెయిన్ గేటు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వారికి కూటమి నాయకులు సంఘీభావం తెలిపి ప్రతిరోజు ఆందోళనలో పాల్గొంటున్నారు. వంటావార్పు అక్కడే చేసుకుంటూ మెయిన్ గేటు వద్దనే 14 రోజులుగా ఉంటున్నారు. ఫ్యాక్టరీలోనికి కార్మికులను, ఉద్యోగులను వెళ్లనివ్వకపోవడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమక్షంలో అల్ట్రాటెక్ ప్రతినిధులతో కూటమి నాయకులు, కార్మికులు చర్చలు జరిపారు. చర్చలు సఫలం అవడంతో ఆందోళన విరమించి 48 మంది కార్మికులు విధులకు హాజరయ్యారు. గురువారం మెయిన్ గేటు వద్ద కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి విజయోత్సహాన్ని ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు, కూటమి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల మండలం కూటమి అధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ 14 రోజులుగా కార్మికులు వేతనాలు పెంచాలని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసన తెలుపు తున్నారన్నారు. వారికి కూటమి తరపున మద్దతు తెలిపామన్నారు. దీనిపై కలెక్టర్ సమక్షంలో చర్చించామన్నారు. కార్మికుల డిమాండ్లను అల్ట్రాటెక్ ప్రతినిధులు పరిష్కరించారన్నారు. కార్మికుల తరపున, సమీప గ్రామస్తుల తరపున కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి, కూటమి నాయకులు రమేష్ రెడ్డి, జాకట విజయ్ శేఖర్, రాజారెడ్డి, పెద్ద సేర్, మస్తాన్, కత్తి ప్రతాపరెడ్డి, జంగం రెడ్డి, న్యాయవాది జాకెట దినేష్ పాల్గొన్నారు.

కార్మికులకు కేక్ అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యులు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం దేశానికి చారిత్రిక అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్య శర్మ, చక్రాయపేట, వేముల మండలం అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, వెంకటేష్, ఉత్తన్న, జానకిరాం, మాబు, రాఘవయ్య, వేమా రాజా, వేమయ్య, నాగరాజు, రమణ, పాల్గొన్నారు.

కడప : మాజీ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గురువారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిమండలం సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి హాజరై కేక్ ను కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్, పిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీక్ ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సంజయ్ కాంత, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, షేక్ నీలం, హమీద్, హరి ప్రసాద్, ముబారక్, సిద్ధిక్, గద్దె సునీత, గౌరీ దేవి, సద్దాం పాల్గొన్నారు.

ఖాజీపేట : రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు కూడలిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ వెంకటరమణ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ప్రజలకు మంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హాజీ గౌస్, రచయిత ఇంతియాజుద్దీన్ పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాహూల్ గాంధీ పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, పులివెందుల శాఖ మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్‌కుమార్ రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిలు రామకృష్ణ, రామాంజనేయులు రెడ్డి, వెంకటేష్, పులివెందుల నాయకులు ఖాదర్ బాషా, చక్రి, అక్షిత్, విజయ్, వేమయ్య, నాయకులు చందు, ప్రతాప్ పాల్గొన్నారు.

చాపాడు : రాహూల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా పల్లవోలు కాశీ నాయన వృద్ధాశ్రమంలో పండ్లు, కేక్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చాపాటి రామసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చాపాడు మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రోగుల వద్ద డబ్బు డిమాండ్ చేస్తే చర్యలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రోగుల వద్ద డబ్బు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి సిబ్బందిని హెచ్చరించారు. ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలోని సౌకర్యాలను, శానిటేషన్‌ను పరిశీలించారు. వారుల్లో పర్యటించి అందిస్తున్న చికిత్సను రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. రోగులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలన్నారు. రోగుల పట్ల ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీవాణి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

అభివృద్ధికి వార్డు మెంబర్లు సహకరించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి కోరారు. గురువారం పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డిని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంచాయతీ పాలక మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాధవరెడ్డిని శాలువాతో వార్డు మెంబర్లు ఘనంగా సత్కరించారు. గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలకు వెంటనే పరిష్కార మార్గం చూపుతానని ఇఒ తెలిపారు. శ్రీరామ్ నగర్‌లో తాగునీటి సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. పంచాయతీలో పనిచేసే కార్మికులందరికీ త్వరలో జీతాలను పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటునివ్వాలన్నారు. వార్డు సభ్యులు ముత్యాల ఆంజనేయులు, షామీర్, గణేష్, ఉమర్, సునీల్, నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

వైసిపి జిల్లా వాలంటీర్ విభాగ కార్యదర్శిగా విద్యాసాగర్‌రెడ్డి

వేముల : వైసిపి జిల్లా వాలంటరీ విభాగ కార్యదర్శిగా రాజుల విద్యాసాగర్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్‌రెడ్డికి, వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం గండిలో జరుగు తున్న పనులను పరిశీలించేందుకు వచ్చిన ఎంపీని ఆయన సన్మానించారు. వేమనారాయణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ఎమ్మెల్యే ఆరోపణల్లో నిజం లేదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తనపై చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక రూరల్ పరిధిలోని దొరసానిపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు, ఎన్నికల ప్రచారంలో ఇటీవల ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తనపై పలు ఆరోపణలు చేశారని, వాటిలో ఏ మాత్రం నిజం లేదన్నారు. ఒకవేళ నిజమే ఐతే సంవత్సరం రోజుల కూటమి పాలనలో తనపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. బాధిత ప్రజలతో చెప్పించి, తనపై విచారణ జరిపించే అవకాశం ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గోల్‌మాల్ నిరూపించక పోవడం వెనుక ఆంతర్యమేమిటో తెలపాలన్నారు. మరోసారి విమర్శ చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, మన్నె సత్యం, నూకా నాగేంద్ర, అనిల్, మండల వైసిపి అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, గోటూరు వెంకటేశ్ పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయని, వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రాఘవరెడ్డి, ఆ పార్టీ మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్‌రెడ్డి కోరారు. ఖాజీపేటలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఉండడంతో రైతు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారికి తక్షణం పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా వ్యవహరిస్తోందని ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు

ముద్దనూరు సర్వేయర్‌గా విజయభాస్కర్

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు మండల సర్వేయర్‌గా విజయభాస్కర్ గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన రాజుపాలెం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ మండల డిప్యూటీ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న యశోవర్ధన్ రాజు గోపవరం మండలానికి వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం విజయభాస్కర్ మాట్లాడుతూ ఇళ్లు, భూ సంబంధమైన కొలతలు సర్వే చేసేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రయివేటు పాఠశాలల్లో సామాన్య ప్రజల నుండి వసూలు చేస్తున్న అధిక ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం ఆరికట్టాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా కో-కన్వీనర్ దాదాపీర్ డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మొద్దు నిద్రలో నుండి లేచి ప్రయివేటు పాఠశాలల అక్రమ ఫీజులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయివేటు యాజమాన్యాలు అధిక ఫీజులను వసూలు చేసి పేదలను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికివందనం పథకాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయివేటు పాఠశాల యాజమాన్యం విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కినట్లు ఆరోపించారు. ప్రయివేటు పాఠశాలలో కేవలం ఎల్‌కేజీ నుండి పదో తరగతి వరకు రూ.12,000 నుండి రూ.40 వేలు వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్, కలెక్టర్, డిఇఒ, ఎంఇఒలు ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని వారు ప్రశ్నించారు. సమావేశంలో మండల ఆప్ సభ్యులు ఎస్ఎండి గౌస్ పాల్గొన్నారు.

అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం

ప్రజాశక్తి - చాపాడు

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, అయిదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని చాపాడు సెక్టార్ సిడిపిఒ సయ్యద్ ముంతాజ్ బేగం తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో చాపాడు మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులను గుర్తించి వారికి ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అయిదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారంతోపాటు వారికి ఆటపాటలతో పాటు చదువుపై మక్కువ ఏర్పడేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం పిపి1, పిపి2 తరగతులకు సంబంధించి పుస్తకాలను కూడా సరఫరా చేసిందన్నారు. వీటిని అంగన్వాడీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు పంపిణీ చేయాలన్నారు. ఈ పుస్తకాలను అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సుబ్బరత్నమ్మ, ప్రవీణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

112 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

విద్యార్థులు తమకు ఏదైనా సమస్య వస్తే 112కు సమాచారం ఇచ్చి సేవలను పొందవచ్చని స్థానిక సీఐ ఆర్.మోహన్ సూచించారు. గురువారం మండల పరిధిలోని పేరారెడ్డి కొట్టాల వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థులకు 112 ఉచిత సేవల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ముద్దనూరు : సైబర్ నేరాలపై.. బాలికలు, పిల్లలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, చట్టాలపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని సిఐ దస్తగిరి విద్యార్థులకు సూచించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం సిఐ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, హెల్ప్‌లైన్ నెంబర్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు పి.రాజ్యలక్ష్మి, మహిళా కానిస్టేబుల్ వాణి పాల్గొన్నారు.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA

O.S.No.763 of 2023

Between:
M/s Canara Bank, (e-syndicate Bank), represented by its Branch Manager, Station Road Branch, Kadapa City.

...Plaintiff

And

1. Dudekula Parveen, Wife of D. Hussain Vali, aged about 42 years, Dudekula, business, resident of Alankhanpalli, Kadapa City, Mandal and District.

...Defendant No.1

SUIT SUMMON TO DEFENDANT NO.1

Please take summon that the plaintiff has filed the above suit against you for recovery of loan amount and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 17.07.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Plaintiff,
Kadapa. Cell: 8500271919.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA

O.S.No.633 of 2023

Between:
M/s Canara Bank, (e-syndicate Bank), represented by its Branch Manager, Station Road Branch, Kadapa City.

...Plaintiff

And

2. Dudekula Sharif, Son of D. Naganna, aged about 42 years, Hindu, Business, resident of Alan khanpalli, Kadapa City, and District.

...Defendant No.2

SUIT SUMMON TO DEFENDANT NO.2

Please take summon that the plaintiff has filed the above suit against you for recovery of loan amount and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 04.07.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Plaintiff,
Kadapa.
Cell: 8500271919.

IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE:: KADAPA

O.S.No: 599/2021

Karnataka Bank Ltd., Kadapa, Rep. by its Branch Manager

...Plaintiff

Vs

Hanumanthu Prabhuleti and 2 others.
To
Hanumanthu Prabhuleti, S/o. P.P.Yellalu, Ranga puram, Hindu, aged about 45 years, residing at Appanapalle, Pathuru, Nagapatnam, Y.S.R. Kadapa (dt), Andhra Pradesh - 516203.

...Defendants

NOTICE TO DEFENDANT NO-1

Take notice that the plaintiff has instituted a suit against you for recovery of Rs. 2,70,301-40 Paise you are hereby summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material questions on 12-08-2025 at 10-30 AM in the forenoon without fail, otherwise the matter will be decided against you as per law.

//By order of the Court//

A.RAVINDRANATH
Advocate for plaintiff
Kadapa, A.P.

PUBLIC NOTICE

It is hereby informed that one Yeturi Sarojamma W/o Kittanna, residing Door.No:1/68,Assessment No:68 of Chapadu Mandal,N.Obayyapalli Panchayat, N.Obayyapalli Village, YSR Kadapa District, I am issuing the following notice to the General Public that my client is going to Mortgage (Tata capital Limited Kadapa branch) the below mentioned property as security by way of Regd. gift deed dt.26.03.2025 with No.3217/2025, document for the bellow mentioned schedule property by in favour of Yeturi Sarojamma W/o Kittanna executed by his Husbend Yeturi Kittanna if any one has claims objections shall be informed to the below mentioned address with in 7 days from the date of issuance of the notice along with undersigned necessary documentary evidence, if no objections are received from public further action will be taken concluding that the property is free all claims an objections from the public YSR Kadapa District, YSR Kadapa Registration District, Proodutur Sub-District, Chapadu Mandal, N.Obayyapalli Panchayat,N.Obayyapalli Village accounts survey No.329/B in that site constructed RCC House Door No:1/68, assessment No.68, bounded on the East: Donor Site,West: House of Chandra Sekhar,North: House of U Sudhakar, South : Rastha. In between measuring: East-west: 50 Fts Or 15.240 Mts,North-south: 41 Fts Or 12.496 Mts.; Admeasuring 227.78 sq. yards of site and that site constructed RCC House measuring East-west : 40 Fts Or 12.192 Mts North-south: 30 Fts Or 9.144 Mts, Admeasuring 1200 sq. Feets.

N.MUNI REDDY
Advocate
Cell No.7093016598

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA

O.S.No.629 of 2023

Between:
M/s Canara Bank, (e-syndicate Bank), represented by its Branch Manager, Station Road Branch, Kadapa City.

...Plaintiff

And

1. Garisapati Murali, Son of G. Guppanna, Hindu, aged about 57 years, Hindu, business, Residing at Alankhanpalli, Kadapa District.
2. Puli Naga Lakshumma, Wife of P. Subbaraydu, Hindu, Aged about 64 years, resident of D.No. 1/149-A, Alankhanpalli, Kadapa District.

...Defendant Nos. 1&2

SUIT SUMMONS TO DEFENDANT Nos.1&2

Please take summons that the plaintiff has filed the above suit against you for recovery of loan amount and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 17.07.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Plaintiff,
Kadapa.
Cell: 8500271919.